## కూకట్‌పల్లి ఎమ్మెల్యేను కలిసిన రాగిడి లక్ష్మారెడ్డి



ఎమ్మెల్యే కృష్ణారావుతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జనవరి 24: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును శుక్రవారం బీఆర్‌ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి కలిశారు. ఎమ్మెల్యే మాధవరంను పోలీసులు హౌస్ అరెస్టు చేసిన నేపథ్యంలో ఆయన్ను కలిశారు. ఈసందర్భంగా రాగిడి మాట్లాడుతూ.. హౌసింగ్‌బోర్డు స్థలాల వేలం పాట వేయడాన్ని ఖండించిన ఎమ్మెల్యేను హౌస్ అరెస్టు చేయడం దారుణమన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయాలన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావుకు రాగిడి మద్దతు తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో క్రీడోత్సవాలు



క్రీడలను ప్రారంభిస్తున్న సాంకేతిక విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనాథ్

రామంతాపూర్,జనవరి 24 : రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో శుక్రవారం జిల్లా స్థాయి పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ప్రారంభమయ్యాయి. సాంకేతిక విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సీ. శ్రీనాథ్ ముఖ్యఅతిథిగా హజరై క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. విద్యతో పాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రీడలతో శరీర దారుఢ్యం ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వినయ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ హయాంలోనే విశేష అభివృద్ధి

- మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, ఎంపీ ఈటలతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మేడ్చల్ రూరల్, జనవరి 24: బీఆర్‌ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే పల్లెలు, పట్టణాలు అభివృద్ధి సాధించాయని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి తాము ప్రణాళికాబద్ధంగా కృషిచేశామని పేర్కొన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి శుక్ర వారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధికి మారుపేరుగా నిలిచిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శైలజ, బీఆర్‌ఎస్ నేత, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు హేమంత్‌రెడ్డి, మల్లికార్జున్ ముదిరాజ్, పెంటయ్య, శ్రీనివాస్ యాదవ్, రజితావెంకటేశ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

### ఘట్‌కేసర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



ఘట్‌కేసర్ గురుకుల పాఠశాలలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన ప్రజాప్రతినిధులకే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డుల్లో రూ.4.02 కోట్ల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఘట్‌కేసర్ పట్టణాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు ఆయన చెప్పారు.

### క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు సాధ్యం : ఎమ్మెల్యే మల్లారెడ్డి

క్రీడలతోనే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధ్యమని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ గురుకుల కళాశాల మైదానంలో మల్లారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, తద్వారా గుర్తింపుతోపాటు స్నేహ సంబంధాలు మెరుగుపడుతాయన్నారు.

కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ తోటకూర వజ్రేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ బి బ్లాక్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎండీ సిరాజ్, పీఏసీఎస్ మాజీ చైర్మ న్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్లు, పట్టణ జేఏసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, నాయకులు ముత్యాలు యాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, నవీన్ ప్రకాశ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రమోద్‌గుప్తా, డాక్టర్ జంగయ్య, విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రామిరెడ్డి ఆశయాలు సాధించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఎలిఫెంట్ చౌరస్తాలో రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పాల్గొన్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు

మల్లాపూర్, జనవరి 24 : రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకెళ్లాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎలిఫెంట్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి విగ్రహాన్ని శుక్రవారం ఆయన కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బండారి నీలంరెడ్డి, పావనిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సంఘం అధ్యక్షుడు రాజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పద్మారెడ్డి, ధర్మారెడ్డి, రంగారెడ్డి, ముత్యంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, దయాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బండారి



రామంతాపూర్ : మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ ఉత్తరాఖండ్ పర్యటనలో అస్వస్థతకు గురై గుండె శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. శుక్రవారం ఆయన్ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## రేకులు అడ్డంపెట్టి.. మార్కెట్ స్థలం కబ్జా!

- అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు

జవహర్‌నగర్, జనవరి 24: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా అవసరాల కోసం వెజ్‌నాన్ వెజ్ మార్కెట్‌ను కేటాయించగా... కోట్ల విలువైన ఆ స్థలంపై కబ్జాదారుల కన్ను పడింది. ఆదునుచూసి రేకులు అడ్డంపెట్టి... అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. కాప్రా తహసీల్దార్ సుచరిత సకాలంలో స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయించారు.

జవహర్‌నగర్ కార్పొరేషన్ సర్వే నెంబర్ 614లో వెజ్‌నాన్‌వెజ్ మార్కెట్‌కు స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలంలో కబ్జాదారులు అక్రమ నిర్మాణాలు చేశారనే సమాచారం మేరకు తహసీల్దార్ సుచరిత ఆదేశాల మేరకు శుక్రవారం రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ సర్కారు స్థలాలు కబ్జా చేయడమే కాకుండా... అక్రమాలను తొలగించేందుకు వెళ్ళే ప్రభుత్వ



వెజ్‌నాన్‌వెజ్ మార్కెట్‌లో అధికారులు కూల్చివేసిన అక్రమ నిర్మాణాలు

అధికారుల విధులకు ఆటంకం కలిగించే అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని హెచ్చరించారు. ప్రజా అవసరాలకు కేటాయించిన స్థలాల్లో ఫెన్సింగ్ వేయాలని మున్సిపల్ అధికారులకు ఇప్పటికే సూచించామని తెలిపారు. త్వరలోనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వీరేంద్రసాయి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 24 : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని వరంగల్ ఎన్ఐటీ పూర్వ ప్రొఫెసర్ రామచంద్రయ్య అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నాగారం పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో 'ఆడపిల్లను పుట్టనిద్దాం- పెరగనిద్దాం- చదవనిద్దాం-బతకనిద్దాం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ.. ఆడపిల్లలను తక్కువగా చూడటం తల్లిదండ్రులు మానుకోవాలన్నారు. మాజీ ఎంపీపీ మాదిరెడ్డి స్వప్న, కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, జేవీవీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, నాగరాజు, శ్రావణ్, పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మహిళల భద్రతపై ర్యాలీ

రామంతాపూర్ : జడ్పీ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మహిళల భద్రత, హక్కులపై ఉమెన్ సేఫ్టీ వింగ్, టీ షీమ్ ఆధ్వర్యంలో వేయి మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను అవిష్కరిస్తున్న రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, మాజీ ఎంపీపీ స్వప్న తదితరులు

అదేవిధంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం డబ్ల్యూఈసీ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం నిర్వహించారు.. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఏ. రవిప్రసాద్, డబ్ల్యూ ఈసీ సమన్వయకర్త డాక్టర్ ఎన్ రాజశ్రీ, కోర్డినేటర్ కె. గీత తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్‌లో..

ఘట్‌కేసర్ : పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి హేమలత పాల్గొని మాట్లాడారు.





## భూమిలేని కూలీలకు 'ఆత్మీయ భరోసా' ఇవ్వాలి



ఘట్‌కేసర్ ఎంపీడీవో గీతారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అంకుషాపూర్ మహిళలు

ఘట్‌కేసర్, జనవరి 24: భూమి లేని వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని అంకుషాపూర్ మహిళలు శుక్రవారం ఎంపీడీవో గీతారెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానిక గాంధీ విగ్ర హం వద్ద ఆందోళన నిర్వహించారు. ప్రభు త్వం ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చేసిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాట మార్చి 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల ఉపాధి హామీ పని చేసినవారికి మాత్రమే ఇస్తామని షరతులు పెడుతున్నదని ఆరోపించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అవుషాపూర్ గ్రామ మహిళలు సుశీల, నర్సమ్మ, చంద్రకళ, పుణ్యవతి, శ్యామల, సుశీల, కవిత పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు : కార్పొరేటర్



వంతన పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి

ఉప్పల్, జనవరి 24 : ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రమిస్తున్నామని నాచారం కార్పొరేటర్ శాంతిసాయి జెన్‌శేఖర్ అన్నారు. నాచారం డివిజన్‌లోని అంబేద్కర్‌నగర్ నుంచి కార్తికేయనగర రహదారి వంతెన నిర్మాణ పనులను కార్పొరేటర్ శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.74 లక్షల నిధులు మంజూరు చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను క్యాన్సల్ చేసిందన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి మళ్లీ నిధులు తెచ్చి వంతెన నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. కాలనీవాసులు ఎమ్మెల్యే, కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, నేతలు రామకృష్ణ, బుచ్చన్న, భాను, స్వామి, అశోక్, నర్సింగ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన




రామంతాపూర్,జనవరి 24 : ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కలిసి పోలీసులు శుక్రవారం ఉప్పల రింగ్ రోడ్డు వద్ద ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ యువక్ కేంద్ర సంఘటన్ సౌజన్యంతో టీషర్ట్స్, క్యాప్స్, డైరీలు అందజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ జి.లక్ష్మిమాధవి, ఎస్ఐలు నరేశ్,రమేశ్,నాగభూషణం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్‌కుకుమార్, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, జిల్లా యువజనాధికారి ఐజయ్య, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు డాక్టర్ ఎన్ రాజశ్రీ,డాక్టర్ సత్యనారాయణ,డాక్టర్ తిరుపతయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి సీఐటీయూ కృషి



చర్లపల్లి, జనవరి 24 : కార్మికుల సంక్షేమానికి సీఐటీయూ కృషి చేస్తున్నదని సంఘంగా మేడ్చల్ జిల్లా నాయకుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామిక వాడలోని 3డీ ఫోమ్ కట్ పరిశ్రమలోని కార్మికులకు జిల్లా లేబర్ అధికారి శ్యామ్‌సుందర్ జాజు సమక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో వేతన ఒప్పందం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా పారిశ్రామికవాడల్లో పనిచేస్తున్న కార్మికులకు న్యాయ సలహాలు, వారి సమస్యలను పరిష్కరించేందుకు సీఐటీయూ ముందుటందన్నారు. కార్యక్రమంలో 3డీ ఫోమ్ కట్ పరిశ్రమ కార్మికులు, సీఐటీయూ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## మసీదు వద్ద బాలుడు.. పోలీసులకు అప్పగింత



మహ్మద్ అయాన్

జవహర్‌నగర్, జనవరి 24: అంబేద్కర్‌నగర్‌లోని ఓ మసీదు వద్ద మాటలు సరిగ్గారాని బాలుడు ఒంటరిగా ఉండటాన్ని గుర్తించిన స్థానికులు జవహర్‌నగర్ పోలీసులకు అప్పగించారు. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ అంబేద్కర్‌నగర్‌లోని అయేషా మసీదు సమీపంలో సుమారు మూడేండ్ల బాలుడు మహ్మద్ అయాన్ శుక్రవారం ఉదయం ఏడ్చుకుంటూ కనిపించాడు. స్థానికులు గుర్తించి బాలుడిని తల్లిదండ్రుల పేర్లు చెప్పాలని ప్రశ్నించగా సరిగ్గా సమాధానం చెప్పలేకపోయాడు. వెంటనే జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో బాలుడు అయాన్‌ను అప్పగించారు. బాలుడి కోసం జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

### మాజీ ఎంపీపీ, మరికొందరిపై ట్రెస్‌పాస్ కేసు

పోచారం, జనవరి 24 : ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి( బీజేపీ), మరికొందరిపై పోచారం పోలీస్టేషన్‌లో ట్రెస్‌పాస్ కేసు నమోదైనట్లు సీఐ రాజువర్మ శుక్రవారం విలేకరులకు తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కొర్రెముల్ రెవెన్యూ పరిధిలోని ఏకశిల వెంచర్‌లో భూ వివాదాల కారణంగా ఈ ప్రాంతంలోకి ఎవరూ రాకూడదనే నిబంధనలున్నాయి. అయినప్పటికీ మాజీ ఎంపీపీ గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ప్లాట్ ఓనర్ల సమావేశం నిర్వహించారని, అంతే కాకుండా వ్యవసాయ భూమిలోకి ప్రవేశించి జేసీబీలతో చదును చేశారని భూ యజమాని ఆలూరి వెంకటేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

### వివిధ కోర్సుల పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 24: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) ఎనిమిదో సెమిస్టర్ మేకప్, బీసీఏ ఆరో సెమిస్టర్ మేకప్ పరీక్ష ఫలితాలను విడుదల చేశామని పేర్కొన్నారు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపారు.

# పోలీస్ బందోబస్తు నడుమ వార్డు సభలు

- ప్రశ్నించిన వారిని పక్కకు నెట్టివేసిన పోలీసులు
- అడుగడుగునా అధికారుల నిలదీతలు



శామీర్‌పేటలో పోలీస్ బందోబస్తులో సభ నిర్వహిస్తున్న అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు

శామీర్‌పేట, జనవరి 24 : ప్రజాపాలన సభల్లో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతల తీరుతెన్నులపై రోజురోజుకు ప్రజాగ్రహం వ్యక్తమవుతూనే ఉన్నది. పోలీస్ బందోబస్తు నడుమ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపిక కోసం గ్రామ, వార్డు సభలు కొనసాగుతున్నాయి.. శుక్రవారం శామీర్‌పేట మండల కేంద్రంలో నిర్వహించిన వార్డు సభలో పోలీసుల కంచెలు ఏర్పాటు చేసి ప్రజాపాలన లబ్ధిదారుల ఎంపిక చేపట్టారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పర్యటన సందర్భంగా ప్రజలు అడ్డుకోకుండా ముందస్తుగా సీఐ శ్రీనాథ్ నేతృత్వంలో భారీ బందోబస్తు నిర్వహించారు. అడుగడుగునా పోలీసుల గస్తీ, ప్రశ్నిస్తే పట్టుకుని పక్కకు నెట్టివేయడం కనిపించింది. ఇందిలా ఉండగా శామీర్‌పేటలో సభకు డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి హాజరు కాగా అధికారులు స్టేజీపైకి ఆహ్వానించారు. అధికారికంగా జరుగుతుందా ? పార్టీ కార్యక్రమమా ? అని బీజేపీ నేతల సుదర్శన్ ప్రశ్నించడంతో రెండు నిమిషాలు ప్రజల్లో కూర్చుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు. లబ్ధిదారుల ఎంపిక సభలో ఉమ్మడి శామీర్‌పేట మండలంలో అధికారులకు, కాంగ్రెస్ పార్టీ నేతలకు ప్రజలు ప్రశ్నిల వర్షం కురిపించారు.

### అధికారులను నిలదీసిన ప్రజలు

నేరేడ్‌మెట్, జనవరి 24 : ప్రజాపాలన వార్డుసభల్లో ప్రోటోకాల్ పాటించడం లేదని వినాయకనగర్ డివిజన్ అధ్యక్షుడు తులసీ సురేశ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్‌లోని దీన్‌దయాల్‌నగర్‌లో శుక్రవారం నిర్వహించిన వార్డుసభలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులైన ప్రజలకు ఎందుకివ్వరూ అంటూ అధికారులను నిలదీశారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇవ్వాల్సిందేనని మహిళలు పట్టుపట్టి అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దీన్‌దయాల్‌నగర్‌లో అధికారులను నిలదీస్తున్న బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు సురేశ్, మహిళలు

### ప్రజలను రోడ్లపైకి లాగడమే.. ప్రజాపాలనా? : కార్పొరేటర్ ప్రశ్న



జవహర్‌నగర్ : 27వ డివిజన్‌వార్డుసభలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలకు వివరిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి

జవహర్‌నగర్ : ప్రజలను రోడ్లపైకి లాగడమే ప్రజాపాలనా? రేషన్‌కార్డులు ఇస్తామని ప్రకటించం తప్పిపే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి వరకు ఒరగబెట్టిందేమీ లేదని కార్పొరేటర్ జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి దుయ్యబట్టారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ 27వ డివిజన్‌లో ప్రజాపాలనలో భాగంగా కమిషనర్ డాకూనాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పేదలకు అందని ద్రాక్షగా మారాయన్నారు. ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పేరుతో ప్రజలకు చేరువ కావాలని అడిన నాటకం బెడిసికొట్టిందన్నారు. పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌వో వెంకటేశం, తెలంగాణ ఉద్యమకారుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సురక్షితంగా గమ్యం చేరాలంటే డ్రైవర్ పాత్రే కీలకం



ఘట్‌కేసర్, జనవరి 24 : ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరాలంటే డ్రైవర్ పాత్రే కీలకమని ఘట్‌కేసర్ ఎస్సై జీ. నర్సింహ తెలిపారు. ఘట్‌కేసర్ ఆర్టీసీ బస్‌స్టేషన్ ఆవరణలో చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ డ్రైవర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదరహిత డ్రైవర్లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. రోడ్డు భద్రతపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనపరిచిన జడ్పీ పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. డిపో మేనేజర్ కవిత మాట్లాడుతూ.. ప్రతి ఏటా జనవరి 24న ఆర్టీసీ డ్రైవర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ల కృషితోనే ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకుంటున్నట్లు చెప్పారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

మల్కాజిగిరి, జనవరి 24: గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘ టన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యానారా యణ కథనం ప్రకారం... మౌలాలి కర్బన్ కంపెనీ వద్ద గుర్తు తెలియన వ్యక్తి(55) అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి వెళ్లిన పోలీసులు అతడిని పరిశీలించగా అప్పటికే మరణించినట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖాన మార్చురీకి తరలిచారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



శామీర్‌పేట వార్డు సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి

శామీర్‌పేట, జనవరి 24 : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్సీ,ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేటలో శుక్రవారం నిర్వహించిన వార్డు సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 26న ఆరు గ్యారంటీల్లో మిగిలిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుపరుస్తుందన్నారు. మేడ్చల్ జిల్లాలో 4104 మంది రైతులకు రూ .28 కోట్ల రుణ మాఫీ జరిగిందన్నారు. దశలవారికి ప్రభుత్వ కార్యాక్రమాలు, పథకాలను ప్రజలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్సింలుయాదవ్, ఎంపీడీవో మమతాబాయి, మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, తాసీల్దార్ యాదగిరిరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కీసర ఆర్డీఓగా వెంకటఉపేందర్‌రెడ్డి

కీసర, జనవరి 24: కీసర రెవెన్యూ డివిజనల్ అధికారిగా వెంకట్ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఆర్డీవోగా పనిచేసిన సైదులు సిరిసిల్లా జిల్లాకు బదిలీ అయ్యారు. గతంలోనూ వెంకట ఉపేందర్‌రెడ్డి ఇక్కడ ఆర్డీవోగా పనిచేశారు. భూసేకరణ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతుండటంతో కీసర ఆర్డీవోగా వెంకట ఉపేందర్‌రెడ్డి నియామకం కావడం విశేషం.

## సమస్యలు పరిష్కరించాలని జడ్సీకి వినతి

చర్లపల్లి, జనవరి 24 : డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్‌కు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె రెడ్డి కాలనీలో విలేకరులతో మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు కాలనీలలో పూర్తి స్థాయిలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. వివిధ విభాగాల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.